# భారత గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే



**నారాయణఖేడ్ ఏప్రిల్ 11 (సిరి న్యూస్)**

నియోజకవర్గం పరిధిలోని కల్హేర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసిఆయనజన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులు జి దేవదాసు మాట్లాడుతూ 19వ శతాబ్దంలో బహుజనులకు విద్యను అందించడంలో ఎంతో కష్టపడిన ఘనత మహాత్మ జ్యోతిరావు బాపులే సావిత్రిబాయి దంపతులకు దక్కుతుందన్నారు. శ్రీని బానిసగా చూస్తున్న ఆ కాలంలో స్త్రీకి విద్య అవసరాన్ని గుర్తించి భారతదేశంలోని మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించిన ఘనత పూలే దంపతులకు దక్కిందన్నారు. ఎన్నో అవమానాలకు గురైన విధవరాన్లకు అనాధలకు పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించారన్నారు. మనభారత రాజ్యాంగ వ్రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు బాపులేను తన రాజకీయ గురువుగా స్వీకరించారన్నారు. 14వ శతాబ్దంలో చత్రపతి శివాజీని బ్రాహ్మణ సమాజం హత్య చేసి బహుజన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు హక్కులు లేకుండా చేసిన చరిత్రను మహాత్మ జ్యోతిరావు బాపులే భారత దేశానికి అందించారన్నారు. మహాత్మ జ్యోతిరావు బాపులే గొప్ప ఆర్థిక సాంఘిక సంఘసంస్కర్తగా నేడు కొనియాడ పడడం ఆయన అనుసరించిన మార్గాలే బహుజనులకు దిశ నిర్దేశం చేశారన్నారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్పార్టీఅధ్యక్షులు బుర్ర పోచయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు గంగారెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, సత్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ ఫయీం, కోడి గంగారాం, కృష్ణారెడ్డి,ఈరన్న, పిట్ల శంకర్, వడ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన కుటుంబానికి ఆర్థిక సాయం

**నారాయణ్ ఖేడ్, ఏప్రిల్ 11 (సిరి న్యూస్)**



మండల పరిధిలోని చప్తా (కే) గ్రామానికి చెందిన నాగపూర్ మారుతి సైదులు, రాములు ఇంటి పైకప్పులు గురువారం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు ఎగిరిపోయి ఇల్లు పూర్తిగా ద్వంసం కావటం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న చాప్టర్ మాజీ సర్పంచ్ సంగమ్మ బాధితులకు ఆర్థిక సాయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్, బిఆంఎస్వి ఖేడ్ అధ్యక్షులు అంజగౌడ్ పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేత

**నారాయణఖేడ్ ఏప్రిల్ 11 (సిరి న్యూస్)**



నూతనంగా ఏర్పడిన నిజాంపేట్ మండలంలోని రామ్ చందర్ తండాకు చెందిన కేతావత్ జయరాం నాయక్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ శుక్రవారం రూ. 2,50,000ల ఎల్ఓసిని లబ్ధిదారుడి కుమారుడికి మినిస్టర్ క్వార్టర్స్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుద్యాల మచ్చేందర్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి అశోక్ నాయక్ తదితరులు ఉన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 11 (సిరి న్యూస్)**




మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్‌ల జన్మదిన సందర్భంగా కెవిపిఎస్ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ , బ్లడ్ డోనర్స్ కార్యకర్తల ఆధ్వర్యంలో 13న మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఖేడ్" బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొఠారినర్సింలు,జె,సంతోష్, జిల్లాసహాయ కార్య దర్శి యస్.గణపతి నేషనల్ ఇండియన్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్, తలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు,మహనీయుల అభిమానులు, మహనీయుల వాదులు, మేధావులు, యువకులు, జాతీయవాదులు గ్రామాల్లోని యువకులు పెద్ద ఎత్తున వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని అన్నారు. పెద్ద సంఖ్యలో వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పశువులను మేపడానికి వెళ్లి యువకుడు మృతి

**కొల్చారం, ఏప్రిల్ 11 సిరి న్యూస్**

కొల్చారం మండల పరిధిలోని చిన్నగనాపూర్ గ్రామానికి చెందిన పోతగాని రామ గౌడ్ (23) పశువులను గురువారం నాడు మేపడానికి వెళ్లాడు. ఆరోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చి మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి పశువుల దగ్గరకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది సమీప ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో శుక్రవారం నాడు సమీపంలోని పెద్ద చెరువులో శవమై లభ్యమైనట్లు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. మృతుని తండ్రి ఆగం గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

# బీసీ బాలుర వసతి గృహంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఝరాసంగం ఏప్రిల్ 11 సిరి న్యూస్:**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి , స్త్రీల విద్యకు బాటలు వేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి శారద అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో పూలే చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీలసంక్షేమం కోసం పనిచేసిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు

**నారాయణఖేడ్ ఏప్రిల్ 11(సిరి న్యూస్)**




ఖేడ్ మండల పరిధిలోని అబ్బెంద గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన చేశారు. దీంతో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు విశ్వనాథ్, దళిత సంఘాల ఆధ్వర్యంలో విగ్రహ ధ్వంసాన్ని నిరసిస్తూ రోడ్డుపైన రాస్తారోకో నిర్వహించారు. తదనంతరం నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని కఠిన శిక్ష విధించాలని కోరారు.

# జగద్గురు పాదుక దర్శనం జయప్రదం చేయాలి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 11 (సిరి న్యూస్)**



మహారాష్ట్రలోని నానీజ్ కి చెందిన జగద్గురు. రామానంద చార్య స్వామి, నరేంద్ర నంద చార్య పాదుక దర్శన కార్యక్రమానికి ఈ నెల 14న సిర్గాపూర్ మండల్ వాసర్ లో ఏర్పాటు చేశామని సాంప్రదాయ భక్తులు దేవిదాస్, బసవ శంకర్, బాటిల్ వెంకట్, అశోక్ దత్తు దేశాయ్ తెలిపారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.